12వ పాఠం సెప్టెంబరు 12-18

# పంచుకొనుటకు యోగ్యత గల ఒక వర్తమానము

**సబ్బాతు మధ్యాహ్నము : సెప్టెంబరు 12**

**ఈ వారమునకు చదువ వలసిన వచనములు : 2పేతురు 1:12, 16-21; ప్రకటన 19:11-18; 14:14-20; ప్రసంగి 12:13, 14; ప్రకట 14:6-12.**

**కంఠతవచనం : "అప్పుడు మరియొక దూతను చూచితిని. అతడు భూనివాసులకు, అనగా ప్రతి జనమునకును, ప్రతి వంశమునకును, ఆయా భాషలు మాటలాడు వారికిని, ప్రతి ప్రజకును ప్రకటించునట్లు నిత్య సువార్త తీసుకొని ఆకాశమధ్యమున ఎగురుచుండెను. అతడు - మీరు దేవునికి భయపడి ఆయనను మహిమ పరచుడి. ఆయన తీర్పు తీర్చు గడియవచ్చెను గనుక ఆకాశమును, భూమిని సముద్రమును, జలధారలను కలుగచేసిన వానికే నమస్కారము చేయుడి అని గొప్ప స్వరముతో చెప్పెను" (ప్రకటన 14:6,7).**

క్రీస్తు యొక్క పాప పరిహారార్థమైన మరణము విశ్వమంతటికి అనగా ఎప్పుడు ఎక్కడ అనే తేడా లేకుండా జీవించిన సర్వ మానవాళికి చెందినదై యున్నది. ఆవిధముగా సువార్త ప్రతి జనమునకును, ప్రతి వంశమునకును ఆయా భాషలు మాటలాడు వారికిని, వివిధ సంస్కృతులకు నేపథ్యములకు చెందిన ప్రజలతోను మాట్లాడుచున్నది. అది ఆయా జాతులుగా విడిపోయిన జనులను కలుపుతుంది. యేసు తన జీవితము మరణము మరియు పునరుత్తానము ద్వారా నరకము యొక్క అంధకార శక్తులు మరియు ఈ లోక సంబంధమైన ఆధిపత్యముపైన విజయము సాధించాడనే అపురూపమైన శుభవార్తను అది ప్రకటిస్తుంది. సువార్త అంతయు యేసును గూర్చినదైయున్నది. ఆయన మన కొరకు మరణించెను. ఇప్పుడు మన కొరకు జీవించుచున్నాడు. పాపమునకు చెల్లించవలసిన రుసుమును చెల్లించి దాని అధికారము నుండి మనలను విడుదల చేయుటకు ఆయన ఒకసారి వచ్చియున్నాడు. మరియు పాపము యొక్క ఉనికి నుండి మనలను విమోచించుటకు ఆయన మరొకసారి రానైయున్నాడు. మనము మరణమునకు పాత్రులమైయుండగ ఆయన మన కొరకు మరణము చెందుట ద్వారా ఆయన వలె మనమును జీవించుటకు యోగ్యతను కలుగచేసెను. క్రీస్తునందు మనము పరిశుద్ధులముగా తీర్చబడినాము. పరిశుద్ధ పరచబడినాము. ఒక దినాన మహిమపర్చబడబోదుము.

యేసు యొక్క రెండు రాకడలను గూర్చి బైబిలు బోధించుచున్నది. మనలను విమోచించుటకు ఆయన ఒకసారి వచ్చెను. మరియు లెక్కింపజాలనంత విలువ పెట్టి కొనిన మనలను తన గృహమునకు తీసుకొని వెళ్ళుటకు ఆయన తిరిగి రానైయున్నాడు. యేసు యొక్క రెండవ రాకడ కొరకు ఈ లోకమును సిద్దపర్చు నిమిత్తము ప్రత్యేకించి బైబిలులోని

ప్రకటన గ్రంథము వ్రాయబడెను. ఈ తరము వారికి అదొక అత్యవసరమైన వర్తమానమైయున్నది. 21 శతాబ్దములోని సమకాలిక సమాజానికి సంబంధించిన మరియు ఉపయుక్తమైన ప్రకటన గ్రంథమును గూర్చి ఈ వారము సబ్బాతు బడి పాఠములో అధ్యయనము చేయబోవుచున్నాము. యేసు తన కడవరి సంఘమునకు ఇచ్చిన కడవరి వర్తమానమును చదువవలసినదని ఆయన ఇచ్చిన వివరములను అందరము కలిసి నూతనముగా కనుగొందాం.

– సెప్టెంబరు 19 సబ్బాతు దినమున ఈ పాఠమును అధ్యయనము చేయుటకు ఈ వారమంతయు సిద్ధపడుడి.

**ఆదివారం** **సెప్టెంబరు 13**

## పేతురు యొక్క నేటి - సత్యమును గూర్చిన వర్తమానము

రక్షణ చరిత్రంతటిలో, భవిష్యత్తులో ఏమి జరగనైయున్నదో అనే విషయాలను ప్రవచన వాక్యము ద్వారా ప్రజలకు తెలియజేసి వారిని సిద్ధపర్చుటకు దేవుడు క్రమముగా ఒక ప్రత్యేక వర్తమానమును పంపిస్తూనేఉన్నాడు. దేవుడు ఎన్నడూ కావలి కాయుట మానలేదు (యెషయా 46:9,10). తీర్పు ప్రజల మీదికి రాక పూర్వమే వారు సిద్ధపడునట్లు ఆయన తన ప్రవక్తల ద్వారా భవిష్యత్తును గూర్చిన వర్తమానములను పంపేవాడు (ఆమోసు 3:7). జల ప్రళయమునకు ముందు నోవహు ద్వారా ప్రవచనమునకు దేవుడు తన వర్తమానమును పంపి జలప్రళయము రాబోవుచున్నదని హెచ్చరించెను. ఐగుప్తులో ఏడు సంవత్సరాలు పుష్కలముగా పంటలు పండే సమయమునకు దేవుడు యోసేపును అధికారిగా హెచ్చించి రాబోవు కరువు కాలమునకు సిద్ధపడుమని హెచ్చరించెను. యెరూషలేమును నాశనము చేయబోవుచున్నారని యూదయ ప్రవక్తలు ఇశ్రాయేలు నాయకులను ముందుగానే తెలియపర్చారు. మారుమనస్సు పొందుడని బాప్తిస్మమిచ్చు యోహాను యొక్క వర్తమానము ద్వారా యేసు యొక్క మొదటి రాక కొరకు దేశమును సిద్ధము చేసెను.

**2పేతురు 1:12 చదువుడి. తన తరము వారికి దేవుడిచ్చిన వర్తమానమును వివరించుటకు పేతురు ఏవిధముగా మాట్లాడాడు?**

\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-

\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-

**2పేతురు 1:16-21 చదువుడి. పేతురు మరియు శిష్యులు ప్రకటించిన సత్యములోని వర్తమానము ఏమిటి?**

\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-

\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-\-

మొదటి శతాబ్దములోగా క్రీస్తు వచ్చాడు అని చెప్పే వర్తమానమునకు శాశ్వతమైన ప్రాధాన్యత ఉన్నది. సిలువ మీద క్రీస్తు చేసిన బలియాగము ద్వారా తండ్రి యొక్క ప్రేమ బయలుపర్చబడినది. పాపమునకు జీతము మరణమైనప్పటికిని, క్రీస్తు ద్వారా నిత్యజీవము

అందరికి సంపాదించబడెను. దానిని విశ్వాసము ద్వారా అంగీకరిస్తున్నామా లేక లేదా అనునది మన స్వేచ్ఛా తీర్మానము మీద ఆధారపడి యుంటుంది (రోమా 3:23; 6:23; ఎఫెసి 2:8). యేసునందు రక్షణ ఉన్నది అనే వర్తమానము పాతదైపోయి ఉపయోగము లేనిది కాదు. అది ప్రతి తరము వారికి 'నేటి సత్యముగానే నిలిచిఉన్నది".

బైబిలులోని చివరి గ్రంథమైన ప్రకటనలో యేసు త్వరలో తిరిగి రానైయున్నాడనే సందర్భమును దృష్టిలో పెట్టుకొని ప్రజలు సిద్ధపడుటకు వీలుగా ఆయన శాశ్వత రక్షణ వర్తమానము వివరించబడెను. మానవుల సంప్రదాయాలలో ఉన్న అసత్యమును మరియు ఆత్మాభిమానముతో కూడిన మతతత్వమును అది బహిరంగ పరచుచున్నది. మానవ జాతి పక్షమున చేసిన కార్యములను ఆది నుండి అంతము వరకు ప్రకటన గ్రంథము బయలుపర్చుచున్నది.

తండ్రి యొక్క స్వభావమునకు యేసు నిజమైన సాక్షియైయున్నాడు. ఆయన "భూరాజుల మీద రాజుయైయున్నాడు" తన సొంత రక్తములో మన పాపములను శుద్ధి చేసిన వాడు మరియు యాజకులుగాను చేసియున్నాడు (ప్రకటన 1:1-6 చూడుడి). ఆయన త్వరలో రానైయున్నాడు గనుక తన ప్రజలను సిద్ధము చేయుటకు తాను ఇచ్చిన తన కడవరి కాల వర్తమానమును గూర్చి మరియు ఆయనను గూర్చి వివరించడమే ప్రకటన గ్రంథము యొక్క వాగ్దానమై యున్నది.

**ప్రకటన గ్రంథమును గూర్చి నీవు ఆలోచించేటప్పుడు, నీ మనస్సులోనికి వచ్చే తలంపు లేమిటి? యేసును గూర్చి కన్నా నీ తలంపులు మృగముల మీద, ప్రవచన చిహ్నముల మీద ఎక్కువగా ఉంటున్నావా? ప్రకటన గ్రంథములో యేసు ఎందుకు ఈ ప్రవచనములను ఇచ్చాడను కొనుచున్నావు? మానవజాతి కొరకు ప్రేమతో కూడిన ఆయన ప్రణాళికలను అవి ఏవిధముగా బయలుపర్చుచున్నవి?**

**సోమవారం** **సెప్టెంబరు 14**

## ప్రకటన గ్రంథము కడవరి కాలమును గూర్చి పెట్టిన దృష్టి

సువార్త గ్రంథములు మౌలికముగా క్రీస్తు యొక్క మొదటి రాకడ మీద దృష్టి పెట్టాయి. ఆయన జనన, జీవితమును, సువార్త పరిచర్య, ఆయన మరణము, పునరుత్థానమును గూర్చిన చరిత్రను అవి వివరించుచున్నవి. అవి కూడా ఆయన రెండవ రాకడను గూర్చి మాట్లాడుచున్నను, ఆ అంశము వాటి యొక్క ప్రధాన విషయము కాదు. అయితే ప్రకటన గ్రంథము శతాబ్దముల తరబడి జరుగుచున్న పోరాటాల యొక్క పరాకాష్టను గూర్చి వివరించుటకు ప్రకటన గ్రంథము తన దృష్టిని పెట్టింది. అందులోని ప్రధాన ప్రవచనములన్నియు మహిమతో ప్రభువు తిరిగి రాకడతో ముగుస్తుంది.

**ప్రకటన 1:7; 11:15; 14:14-20 మరియు ప్రకటన 19:11-18 చదువుడి. ఈ వాక్యాలన్నింటిలో కనిపిస్తున్న ఒకే విధమైన ముగింపు ఏమిటి?**

-----------------------------------------------

-----------------------------------------------

ప్రకటన గ్రంథములో మొదటి అధ్యాయము నుండి చివరి అధ్యాయము వరకు ఉన్న ప్రవచనాలు యేసు యొక్క రెండవ రాకడను గూర్చియే వివరించుచున్నవి. "వధింపబడిన గొఱ్ఱెపిల్ల" (ప్రకటన 5:12) తిరిగి రాజులకు రాజుగాను ప్రభులకు ప్రభువుగాను రానైయున్నాడు. (ప్రకటన 19:16) తన ప్రజలను వ్యతిరేకించి హింసించిన శత్రువులను ఆయన నాశనము చేయనైయున్నాడు (ప్రకటన 17:14). పాపమనే పీడకల నుండి తన ప్రజలను విమోచించి వారిని మహిమ గృహమునకు చేర్చును. మంచి మరియు చెడు మధ్య జరుగుచున్న మహా పోరాటము ముగిసిపోవును. భూమి నూతన పర్చబడును. విమోచించబడిన వారు వారి ప్రభువుతో కలిసి నిరంతరము జీవించెదరు (ప్రకటన 21:1-4).

ప్రకటన 22:7తో ప్రకటన 22:12,17,20 కూడ చూడుడి. యేసు ఈ విధముగా చెప్పియున్నాడు. "ఇదిగో నేను త్వరగా వచ్చుచున్నాను" ఈ గ్రంథములోని ప్రవచన వాక్యములను గైకొనువాడు ధన్యుడు. ఆ విధముగా ఆయన ప్రేమకు స్పందించి, ఆయన కృపను అంగీకరించి, ఆయన సత్యమును వెంబడించి నడుచుకొనుచు, ఆయన రాకడ కొరకు సిద్ధపడమని చివరిగా యేసు పిలుస్తున్నాడు. ప్రకటన గ్రంథము యేసు యొక్క ఆహ్వానముతో ముగుస్తుంది. "ఆత్మయు, పెండ్లికుమార్తెయు రమ్ము అని చెప్పుచున్నాడు. వినువాడును రమ్ము అని చెప్పవలెను" (ప్రకటన 22:17).

ఎందరైతే నిత్య జీవము కొరకు వెతుకుదురో వారందరని ఆయన యొద్దకు రమ్మని మన ప్రభువు ఆహ్వానించుచున్నాడు. రక్షణ వర్తమానమును మనము అంగీకరించి ఆశతో ఆయన రెండవ రాకడ కొరకు ఎదురు చూచుచున్న, మనలను కూడా ఆయనతో కలిసి ఆయన ప్రేమ వర్తమానమును అంగీకరించమని ఇతరులను ఆహ్వానించవలసియున్నామని ఆయన కోరికయైయున్నది. ఆయన రాకడ కొరకు ఈ లోకమును సిద్ధము చేయుటకు ఆయన వర్తమానమును ఇతరులతో పంచుకోమని మనలను తన సువార్త పరిచర్యలో వివిధ ప్రాంతాలకు పంపిస్తున్నాడు. ప్రపంచము నిమిత్తము యేసుకున్న పరిచర్య భారముతో కలిసి పనిచేయడం ద్వారా వచ్చే ఫలితమునకు మించినది వేరొకటి ఉండదు. కడవరికాలమునకు క్రీస్తు యొక్క రక్షణ ప్రణాళిక వర్తమానము ఏమైయున్నదో దానిని ప్రకటించుటకు ఆయనతో కలిసి పనిచేయుటకు మించిన ఘనత వేరొకటి ఉండదు.

**క్రీస్తు త్వరగా వచ్చుచున్నాడా? ఈ విషయాన్ని యోహాను 2000 సం॥ పూర్వము వ్రాసియున్నాడు. మృతుల యొక్క స్థితిని గురించి మనము అర్థము చేసుకున్నపుడు మన మరణము తరువాత క్రీస్తు యొక్క రాకడ ఒక క్షణములో సంభవిస్తుందనే వ్యక్తిగత అనుభవముగా అనిపిస్తుందని ఎందుకు అనుకోవాలి? ఈ విధంగా ఆలోచించినపుడు ఆయన రాకడ ఎంత సమీపములో ఉన్నదో అర్థము చేసుకొనగలమా?**

మంగళవారం సెప్టెంబరు 15

## ప్రకటన గ్రంథము యొక్క కడవరి కాల వర్తమానము

ప్రకటన గ్రంథమునకు కేంద్ర బిందువుగా 14వ అధ్యాయము ఉన్నది. మానవ చరిత్ర యొక్క ముగింపు కాలములో జీవించుచున్న దేవుని ప్రజలకు ఈ అధ్యాయము అతి ప్రాధాన్యమైనది. ఈ గ్రంథము మానవ జాతికి దేవుని యొక్క కడవరి వర్తమానమును వెల్లడించును. ఈ కడవరి కాల వర్తమానము దేవుని యొక్క ప్రజలకు మరియు మానవ జాతియంతటికి అతి ప్రధానమైనది.

**ప్రకటన 14:14-20 చదువుడి. మన ప్రభువు తిరిగి రానైయున్నాడనే విషయాన్ని వివరించుటకు ఏ సాదృశ్యము వాడబడినది?**

---------------------------------------------

---------------------------------------------

క్రీస్తు యొక్క రాకడను గూర్చి వివరించుటకు "పంటను కోయుట" అనే సాదృశ్యము బైబిలంతటిలోను వాడబడినది. (మత్త 13:37-43; మార్కు 4:29) ప్రకటన 14లో పండిన పంటను కోయుటనగా నీతిమంతుల విమోచనమును గూర్చి వివరిస్తుంది. మరియు అతిగా పండిపోయిన ద్రాక్షాపండ్లు పంట దుర్మార్గుల యొక్క వినాశనమును గూర్చి వివరిస్తున్నది. ప్రకటన 14:6-12లో భూమి మీద చివరి పంటను కోయుటకు స్త్రీ పురుషులను సిద్దము చేయుటకు అవసరమైన కడవరి కాల వర్తమానము కనిపిస్తున్నది.

**ప్రకటన 14:6,7 చదువుడి. ఈ రెండు వచనములలో ఉన్న వర్తమానము యొక్క సారాంశము ఏమైయున్నది? ఎడ్వంటిస్టు సంఘ సభ్యులముగా ఎవరమై యున్నామని అర్ధము చేసుకొనుటకు ఇవి మనకు ఎట్లు సహాయపడతాయి?**

---------------------------------------------

---------------------------------------------

ప్రకటన 14లోని మొదటి దూత వర్తమానము 21వ శతాబ్దపు తరము వారి జీవిత లక్ష్యమును గూర్చి వివరిస్తున్నది. అందరికి పాపక్షమాపణ అనుగ్రహించే దేవుని కృపకు సంబంధించిన సువార్తను ప్రకటిస్తున్నది. అది పాప దోషము నుండి మనలను శుద్ధి చేస్తుంది. మనకు శోధనలు జయించే శక్తిని అనుగ్రహిస్తుంది. క్రీస్తు మనలను సృష్టించి విమోచించెను గనుక మన వ్యక్తిగత విలువకు అది మూలాధారమవుతుంది. ఒక దినమున దేవుని యొక్క అంతిమ తీర్పు ద్వారా లోకములో ఉన్న అన్యాయము పూర్తిగా అంతమవుతుంది. అవినీతి శాశ్వత కాలము నిలువలేదని చాలా విలువైన శుభవార్త బయలుపర్చుచున్నది.

**ఒక విధముగా లోకములో సెవెంతు డే ఎడ్వంటిస్టు సభ్యులను కావలి వారిగను, వెలుగు వాహకులుగాను నియమితులయ్యారనే ఒక ప్రత్యేక గుర్తింపు ఇవ్వబడినది. పాపములో నశించిపోవుచున్న లోకమునకు హెచ్చరిక వర్తమానము అందించవలసిన బాధ్యత వారికి అప్పగించబడెను. దేవుని వాక్యమునుండి వారి మీదికి ప్రకాశించుచున్న వెలుగు ప్రసరిస్తుంది.**

**వారి అతి ప్రాముఖ్యమైన సందేశాలను అనగా త్రిదూత వర్తమానాలను ప్రకటించవలసిన బాధ్యత వారికివ్వబడింది. దానికిమించిన సేవ మరొకటిలేదు. వారి దృష్టిని వేరే విషయాలవైపు త్రిప్పవలసిన అవసరములేదు" - ఎలెన్ జి వైట్ సువార్త పరిచర్య, పుటలు 119, 120. ఒక సంఘముగా, వ్యక్తులుగా ఈ మాటలను హృదయమునకు ఏవిధముగా తీసుకొనగలము?**

బుధవారం సెప్టెంబరు 16

## ఎక్కువ పరిపూర్ణముగా దేవుని యొక్క వర్తమానమును అర్థము చేసుకొనుట

యేసు తన కృప ద్వారా మానవ జాతినంతటిని రక్షించగల యోగ్యుడనే కడవరి కాల వర్తమానమును ప్రకటన గ్రంథము సమర్పించుచున్నది. (ప్రకటన 14:6). మనము చేసే ప్రతి క్రియ ద్వారా ఆయనకు భయపడి ఆయనను మహిమపరచవలసియున్నాము. మరియు ఆయన ఆజ్ఞలను గౌరవించి వాటికి విధేయత చూపవలసియున్నాము. ఆయన తీర్పు తీర్చు గడియవచ్చెను (ప్రకటన 14:7). "దేవునికి భయపడి" అనగా అది మన ఆలోచనలకు సంబంధించినదైయున్నది. అది ఒక విజ్ఞప్తి. దాని ప్రకారము దేవుడ్ని సంతోషపరచుటకు మనము జీవించవలసియున్నాము. మన తలంపులన్నిటిలో ఆయనే ప్రథమ స్థానమైయుండాలి. దైవ భీతితో కూడిన జీవితాలను జీవించుటకు విధేయతను చూపించే వైఖరిని కలిగియుండాలని అది సూచిస్తున్నది. (సామె 3:7; అపొ॥కార్య 9:31; 1పేతురు 2:17) దేవుని మహిమపర్చుడి అని ఈ వర్తమానము ద్వారా "మనకు ఆహ్వానము వచ్చుచున్నది" దేవుని మహిమపర్చుడి అనే విషయములో మన జీవితములలో జరిగించే ప్రతి అంశముతో సంబంధము కలిగి యుంటుంది.

**ప్రసంగి 12:13,14 మరియు 1కొరింథి 6:19, 20 చదువుడి. "దేవునికి భయపడి ఆయనను మహిమపరుచుడి" అంటే అర్థమేమిటో గ్రహించుటకు ఈ వచనములు మనకు ఏవిధముగా సహాయపడుచున్నవి?**

మానవులు నీతి విషయములో నిర్లక్ష్యముగా వ్యవహరించుచున్న ఈ కాలములో ఎవరూ ఎవరికి జవాబు నివ్వవలసిన అవసరములేదని లక్షలాది మంది ప్రజలు భావించుచుండగ మనము చేసే క్రియలకు మనమే బాధ్యత వహించవలసియున్నామని "తీర్పు తీర్చు గడియ"ను గూర్చి చెప్పే వర్తమానము మనకు గుర్తు చేస్తున్నది. దేవుని యెడల పూజ్యభావము కలిగియుండాలనే వైఖరి కలిగియుండుటకు దేవునికి విధేయత చూపించుటకు మరియు జరగబోయే తీర్పునకు మధ్య ఒక సంబంధమున్నది. విధేయత ద్వారా యేసుతో రక్షణ బాంధవ్యము ఏర్పడుతుంది. అదొక ఫలము వంటిది. కేవలము ఆయన నీతిని బట్టే ఆయన ఇచ్చే తీర్పు మనకు సహాయపడుతుంది. మరియు ఆయన నీతిలో మనము సురక్షితముగా ఉంటాము. ఆయన నీతిని బట్టి మనము జీవిస్తూ మనము చేసే ప్రతి క్రియ ద్వారా ఆయన నామమును మహిమపరుస్తాము.

**ప్రకటన 14:7; 4:11; ఆది కాం 2:1-3 మరియు నిర్గమ 20:8-11 చదువుడి. దేవుడ్ని నిజముగా ఆరాధించుటకు గల కారణము ఏమిటి? మరియు ఆ విషయాన్ని**

**అర్థము చేసుకొనుటకు సబ్బాతు ఏ విధముగా సహాయపడుతుంది?**

------------------------------------------------

------------------------------------------------

ఆరాధనకు సబ్బాతు గుండె కాయ వంటిది. అందుచేత సాతానుడు ఎల్లప్పుడు సబ్బాతు మీద దాడి చేస్తూనే ఉంటాడు. క్రీస్తు సృష్టికర్తయై యున్నాడని సబ్బాతు ఆయనను హెచ్చిస్తుంది. మరియు ప్రతిచోట ఉన్న స్త్రీ పురుషులను "ఆకాశమును మరియు భూమిని సృజించిన వానికే నమస్కారము చేయుడని సబ్బాతు విజ్ఞప్తి చేస్తుంది" (ప్రకటన 14:7). పరిణామక్రమమును గూర్చి పాఠములను బోధించుచున్న ఈయుగములోని సబ్బాతు సృష్టికర్తను గూర్చి సత్యమును మాట్లాడుచున్నది. మనలను సృష్టించి మరియు ఆయనలో మనకు నిజమైన విలువను కలుగజేసిన యేసును పూజింపవలెనని సబ్బాతు మనలను పిలుచుచున్నది.

**దేవుడు మన సృష్టికర్తయని అందుచేత ఆయన మన ఆరాధనకు యోగ్యుడని గుర్తు చేస్తున్న సబ్బాతు యొక్క ప్రాధాన్యతను గూర్చి ఆలోచించుడి. ప్రతి వారములోని 7 భాగములలో ఒక భాగము దేవుడు మన సృష్టికర్తయైయున్నాడని గుర్తు చేసుకొనుటకు మనము ఏమి చేయాలని ఆయన ఆజ్ఞాపించాడు?**

గురువారం సెప్టెంబరు 17

## దేవుని యొక్క చివరి విజ్ఞప్తి

**ప్రకటన 14:8; ప్రక 17:3-6 మరియు 18:1-4 చదువుడి. ఈ వాక్యముల ద్వారా ఆధ్యాత్మిక బబులోను గురించి మనము నేర్చుకొనేది ఏమిటి?**

------------------------------------------------

------------------------------------------------

ప్రకటన గ్రంథములో కనిపించే "బబులోను" అనే పదము, మానవుల క్రియలు మానవులు నియమించిన సంప్రదాయములు మరియు అబద్ధ విశ్వాససూత్రములతో మిళితమైన ఒక అబద్ధ మత విధానమునకు సూచించుచున్నది. అది యేసు మరియు ఆయన పాప రహితమైన జీవితమునకు మించి మానవులను మరియు వారి స్వనీతిని హెచ్చిస్తుంది. అది దేవుని ఆజ్ఞలకన్నా మానవ మతపరమైన నాయకుల యొక్క ఆజ్ఞలే పాటింపదగినవి అని వాటిని ఉన్నత స్థానములో నిలువబెడుతుంది. బబులోను విగ్రహారాధనకు, సూర్య ఆరాధనకు ఈ అబద్ధ మత విధానము పురాతన బబులోను యొక్క మతాచారములను మోసపూరితముగా నిజ దేవునికి చేసే ఆరాధన విధానములో కలిపి దానిని కలుషితము చేసెను. నశించిపోవుచున్న ఈ ప్రపంచమునకు యేసు మరియు ఆయన నీతికి సంబంధించిన వర్తమానమే దేవుని యొక్క కడవరి వర్తమానమైంది. ఈ సందర్భంగా పరలోకము యొక్క విజ్ఞప్తి ఈ విధముగా ఉన్నది. "బబులోను కూలిపోయెను. కూలిపోయెను. నా ప్రజలారా దానిని విడిచిరండి" అని పిలుపునిచ్చెను (ప్రకటన 18:2,4). క్రీస్తు యొక్క వర్తమానమును

సంపూర్ణముగా ప్రకటించుటకు దానికి ఉన్నతమైన స్థానమును ఇచ్చుటకు దేవుడు తన దైవ సంకల్పముతో సెవెంతు డే ఎడ్వంటిస్టు సంఘమును స్థాపించెను.

యేసును హెచ్చించడమంటే ఆయన బోధించిన ప్రతి విషయాన్ని గైకొనుచు మద్దతు ప్రకటించమని అర్థము. ఎవరైతే మార్గము సత్యము మరియు జీవమైయున్నాడు" (యోహాను 14:6) ఆ యేసునే లోకమునకు ప్రకటించవలసియున్నది. యేసు యొక్క సత్యములకు విరుద్ధముగా ఉన్న బబులోను తప్పులను లోకమునకు వెల్లడించవలసియున్నది.

**ప్రకటన 14:7,9-11 చదువుడి. ఈ వాక్యాలలో ప్రధానముగా చూపించబడిన వ్యత్యాసముతో కూడిన ఆరాధన విషయాలు ఏమిటి?**

---------------------------------------------

---------------------------------------------

ప్రకటన 14 రెండు వేర్వేరు విధాలైన ఆరాధనలను గూర్చి వివరించుచున్నది. ఒకటి సృష్టికర్తను ఆరాధించుట మరియు రెండవది మృగమును ఆరాధించుట. ఈ రెండు విధాలైన ఆరాధనలు అనగా నిజ సబ్బాతు ఆరాధన మరియు నిజ సబ్బాతుబడికి బదులుగా ఏర్పాటు చేయబడిన లేక నకిలి సబ్బాతు దిన ఆరాధన దేవుడు నియమించిన ఆరాధన దినము చుట్టూ కేంద్రీకరించబడి ఉంటాయి. త్వరలో రాబోయే మన రాజు మన విమోచకుడు మన సృష్టికర్తయైన క్రీస్తునందున్న మనకున్న సంరక్షణకు అభయమునకు మరియు విశ్రాంతికి దేవుడు నియమించిన సబ్బాతు ప్రాతినిధ్యం వహించుచున్నది. అయితే నిజ సబ్బాతునకు బదులుగా ఏర్పాటు చేయబడిన నకిలి సబ్బాతు దినము మనుష్యుడు చేసిన శాసనములు లేక మానవుని తెలివి తేటలతో ఏర్పాటు చేయబడిన దానికి ప్రాతినిధ్యం వహించుచున్నది.

**ప్రకటన 14:12 చదువుడి. ఏది ముందు అవతరించినదనే సందర్భములో ఈ వాక్యమేమి చెపుతుంది. ఈ వాక్యములో చట్టము మరియు కృప ఈ రెండు కూడా ఏవిధముగా బయలుపర్చబడినవి? చట్టము కృప సువార్త నుండి విడదీయరాని విషయాలుగా ఉన్నవని ఈ వాక్యము మనకు ఏమి బోధించుచున్నది?**

**శుక్రవారం** **సెప్టెంబరు 18**

## అదనపు అధ్యయనము

భూమి మీద ఒక వెలుగుగా నిలువబడుటకు దేవుడు ప్రాచీన ఇశ్రాయేలును పిలిచినట్లుగా, నేడు తన సంఘమును పిలిచియున్నాడు. బలమైన గండ్ర గొడ్డలి వంటి సత్యము కలిగిన త్రిదూత వర్తమానములతో ఆయన సంఘము నుండి మరియు లోకము నుండి వారిని వేరు చేసి పవిత్రముగా ఆయనకు సమీపముగా వారిని చేర్చుకొనెను. ఆయన చట్టమును కాపాడే వారినిగాను లేక గైకొనే వారినిగా చేయుటయే గాక ఈ కాలమునకు వర్తించే గొప్ప సత్యములకు సంబంధించిన ప్రవచనములను వారికి అప్పగించెను. పురాతన ఇశ్రాయేలుకు ఇచ్చిన పరిశుద్ధ దేవుని వాక్యమును ఇచ్చినట్లుగా ఇవి కూడా నేటి లోకమునకు వెదజల్లబడునట్లుగ అనుగ్రహింపబడెను.

ప్రకటన 14లోని మూడు దూతలు దేవుని వర్తమానములో ఉన్న వెలుగును అంగీకరించిన ప్రజలకు ప్రతినిధులుగా ఉంటూ, దేవుని వర్తమానముతో భూమి యొక్క నలుదిశలకు సాక్ష్యార్థమై వినిపించులాగున వారిని పిలిచి “మీరు లోకమునకు వెలుగైయున్నారని” ఆయనయందు విశ్వాసముంచి వెంబడించుచున్న వారిని గూర్చి చెప్పెను” (మత్తయి 5:14). యేసును అంగీకరించిన ప్రతి ఆత్మలోను కల్వరి సిలువ ఈ విధముగా మాట్లాడుచున్నది. “మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి” (మార్కు 16:15). ఈ పనిని ఆటంకపరచే విషయాన్ని అనుమతించకూడదు. మన కాలమునకు ఇది చాలా ప్రాముఖ్యమైన పనియైయున్నది. మరియు దానికి శాశ్వతమైన గురి యున్నది. యేసు తాను సిలువ మీద చేసిన ప్రాణ త్యాగము ద్వారా మనుష్యుల యెడల ఆయన చూపిన ప్రేమ, ఆయనను వెంబడించే వారినందరిని ఆయన సేవలో ముందుకు సాగిపోవునట్లు ప్రేరేపించును.

“క్రీస్తు ఆనందముగా ప్రతి మానవ సహాయమును అనగా ఆయనకు సమర్పించుకున్న వారిని అంగీకరిస్తాడు. ఆయన మానవులను దైవముతో జత చేయును. ఆ విధముగా చేయుట ద్వారా ఆయన లోకముతో మానవ రూపము దాల్చిన ఆయన దైవత్వము యొక్క రహస్యములను వారితో పంచుకుంటాడు. ఆయనను గూర్చి మాట్లాడండి. ప్రార్థించండి. పాడండి. సత్యమును గూర్చిన ఆయన వర్తమానముతో లోకమును నింపండి. మనము ఊహించని దూర ప్రాంతములకు చొచ్చుకుని ముందుకు సాగిపొండి” ఎలెన్ జి వైట్, సంఘములకు ఉపదేశములు, పుటలు 58, 59.

## చర్చించుకొనుటకు ప్రశ్నలు

1. సెవెంతు డె ఎడ్వంటిస్టు సంఘము, బోధించుచున్న వర్తమానము యొక్క సారాంశమును ప్రకటన 14లోని త్రిదూతవర్తమానము ఎట్లో గుర్తిస్తుంది?
2. సబ్బాతును గూర్చి ఆలోచించండి మరియు అది దేనికి ప్రాతినిధ్యము వహించుచున్నది? దేవుడు మన సృష్టికర్తయని మరియు మన విమోచకుడని మనము గుర్తు చేసుకొను లాగున ప్రతి వారము ఏడువంతులలో ఒక వంతు కాలమును దేవుని ఆజ్ఞ ప్రకారము ప్రత్యేకించవలసియున్నాము. ఆయనను ఆరాధించుటకు మనము ఏదో పరిశుద్ధ పట్టణమునకో లేక పరిశుద్ధ పర్వతమునకో వెళ్ళనవసరము లేదు. ప్రతి వారము సుమారు గంటకు వెయ్యి మైళ్ల వేగముతో (భూమధ్య రేఖ యొద్ద) సబ్బాతు మన యొద్దనే వస్తుంది. దీనిని బట్టి సబ్బాతు సత్యమునకున్న ప్రాధాన్యతను గూర్చి మనము ఎట్లు అర్థము చేసుకొనగలము?
3. “బబులోను కూలిపోయెను” అనే విషయాన్ని ఏవిధముగా మనము వివరించగలము. లేక మృగము యొక్క ముద్రను గూర్చి అంగీకారయోగ్యముగా ఎట్లు వివరించగలము? ఎవరిని నొప్పించక ఈ సత్యములను ఏవిధముగా అంగీకరించగలము?

❖❖❖